# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 17 డిసెంబర్ 2025 | www.balagamtv.com | పేజీలు 4


## విజయ్ దివస్ గర్వించదగ్గ రోజు

- ఉపముఖ్యమంత్రి భట్టి నివాళి
- పరేడ్ గ్రౌండ్‌లో అమర జవాన్ల స్తూపం వద్ద అమరులకు నివాళ్లు



**బలగం టీవీ, హైదరాబాద్‌బ్యూరో**

విజయ్ దివస్ గర్వించదగిన రోజని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. విజయ్ దివస్ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి మంగళవారం ఆయన సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లోని అమర జవాన్ల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆనాటి భారత సైనికులు ధైర్య సాహసాలతో బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించిన రోజు విజయ్ దివస్ అని గుర్తు చేశారు. విజయ్ దివస్ సందర్భంగా ఆనాటి అమర జవాన్లను స్మరించుకోవడం గుర్తించుకోదగిన సందర్భమని అన్నారు. యుద్ధ సమయంలో భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ, సైనిక నాయకులు, అమర జవాన్లందరికీ వందనాలని ఆయన చెప్పారు.

### తెలంగాణ విద్యా సంస్కరణలకు

# కేంద్రం చేయూత కావాలి..



- విద్యాభివృద్ధి రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయింపు ఇవ్వండి
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- ముఖ్యమంత్రి విద్యా రంగంపై పెడుతున్న శ్రద్ధకు కేంద్ర మంత్రి ప్రశంసలు

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

తెలంగాణ విద్యా రంగాభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందరరేగా తెలంగాణవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల (YIIRS)ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. 5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో YIIRSలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, మొత్తంగా 105 పాఠశాలతో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని సీఎం వివరించారు. YIIRSలు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా హబ్‌లుగా ఉండడంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం తెలియజేశారు.

అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగం సమగ్రాభివృద్ధికి

మిగితా 4వ పేజీలో

## హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి

**కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి**

**కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎం లు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు

మిగితా 4వ పేజీలో

# అట్టుడికిన పార్లమెంట్

- జాతిపిత పేరును మార్చడం సరికాదు : ప్రతిపక్షాలు
- ప్రతిపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుప్రవేశపెట్టిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

"మహాత్మా గాంధీ దేశం మొత్తానికి ఆస్తి. జాతిపిత పేరును మార్చడానికి కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఉత్సాహం ఆమోదయోగ్యం కాదు. దేశంలోని పేదలు, అత్యంత పేదలకు ఆధారం, ఆశ్రయమైన ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే బిల్లు ఇది. ఉపాధి హామీ రోజులను 125 రోజులకు పెంచినట్టు ప్రభుత్వం పేర్కొంది. వాస్తవానికి, కొత్త బిల్లులో ఉన్న ఉపాధి కూలీల హక్కులను బలహీనపరిచి కూలీలను తొలగించే నిబంధనలు ఉన్నాయి" అని తెలిపారు. ఈ పరిస్థితిలో బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. బాపూజీ కల రామరాజ్యమని, ఆ పథకానికి రామ్ అని పేరు పెట్టడంలో తప్పేంటని ఎదురుదాడికి దిగారు. కాగా ఈ బిల్లుపై వివరణాత్మక చర్చ జరుగుతుందని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అయితే ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే ఈ చర్యకు వ్యతిరేకంగా సభ్యులు పార్లమెంటు వెలుపల కూడా నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ చిత్ర పటాలతో ఆందోళన చేపట్టారు.

మహాత్మాగాంధీ పేరు లేకుండా తెస్తున్న ఈ కొత్త బిల్లుపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ వ్యతిరేకించనున్నారు. అలాగే ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం గురించి మాత్రమే కాదు ఎంజీఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని అంతం చేయడానికి బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు చేసిన కుట్ర ఇది. సంఘ్ శతాబ్ది సందర్భంగా గాంధీ పేరును తొలగిస్తున్నారు. దీన్నిబట్టే మోడీజీలాగా విదేశీ గడ్డపై బాపుకు పూలు అర్పించేవారు పైకి ఎంత కపటంగా ఉన్నారో తెలుస్తుంది. పేదల హక్కుల్ని కాలరాసే ప్రభుత్వమే ఎంజీఎన్ఆర్ఇజిఎపై దాడి చేస్తుంది. పేదలు, కార్మికులకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా పార్లమెంటులో కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

ప్రతిపాదిత చట్టంతో ఉపాధి చట్టం నియంత్రణను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే తన ఆధీనంలో తీసుకుని, రాష్ట్రాలకు గణనీయమైన ఆర్థిక భారాన్ని బదిలీ చేస్తుంది. కొత్త చట్టం ప్రకారం, కార్మికుల వేతనాలపై ఖర్చులో కేంద్రం 60 శాతం మాత్రమే భరిస్తుంది. మిగిలిన 40 శాతాన్ని రాష్ట్రాలు భరించాల్సి ఉంటుంది. ఈ చట్టానికి సంవత్సరానికి కనీసం రూ. 1.5 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉంటుందని అంచనా వేయగా, రాష్ట్రాలు సమిష్టిగా దాదాపు రూ. రూ. 55,000 కోట్లు ఇవ్వవలసి వస్తుంది. దీని వల్ల వాటి ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. బిల్లులోని ఒక ప్రమాదకరమైన నిబంధన.. వ్యవసాయ సీజన్లలో ఉపాధి హామీని 60 రోజుల వరకు స్తంభింపజేయడానికి అనుమతిస్తుంది. ప్రస్తుతం, ఉపాధిచట్టంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పనిని నిలిపివేయడానికి ఎలాంటి నిబంధన లేదు. కాగా ఈ కొత్త బిల్లు ఉపాధి డిమాండ్ అత్యధికంగా

మిగితా 4వ పేజీలో

## బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలకు అనుమతి

**బీమా చట్టాలు (సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

బీమా రంగంలో కీలక సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. మంగళవారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'సబ్కా బీమా సబ్కీ రక్ష' నినాదంతో బీమా చట్టాలు (సవరణ) బిల్లు%-%2025ను ప్రవేశపెట్టారు. పాలసీదారుల రక్షణను మరింత బలోపేతం చేయడం, బీమా వ్యాప్తిని పెంచడం, దేశంలో బీమా రంగం వృద్ధిని వేగవంతం చేయడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ బిల్లు ద్వారా బీమా చట్టం 1938, జీవిత బీమా కార్పొరేషన్ చట్టం 1956, అలాగే భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం%-%1999 వంటి కీలక చట్టాలకు సవరణలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. 2047 నాటికి అందరికీ బీమా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో పాటు, బీమా రంగంలో వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచే దిశగా ఈ సవరణలు తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. ఈ బిల్లులో అత్యంత ప్రాధాన్యమైన అంశంగా బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (ఎఫ్‌డీఐ) వందశాతం అనుమతి ఇవ్వడం నిలిచింది. ఇప్పటివరకు 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐ పరిమితిని పూర్తిగా తొలగిస్తూ, ఈ సవరణ బిల్లుతో వందశాతం ఎఫ్‌డీఐలకు తలుపులు తెరచినట్లైంది. ఈ నిర్ణయం వల్ల బీమా రంగంలో పెట్టుబడులు పెరిగి, కొత్త సంస్థలు ప్రవేశించడంతో పాటు, పోటీ పెరిగి పాలసీదారులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ప్రపంచానికి కొత్త వృద్ధి ఇంజిన్, విశ్వసనీయ సరఫరా గొలుసు అవసరం

- ప్రధాని మోదీ

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ప్రపంచానికి కొత్త వృద్ధి చోదకం, విశ్వసనీయ సరఫరా గొలుసు అత్యవసరమని, ఈ అవసరాన్ని తీర్చడంలో భారత్, జోర్డాన్‌లు కలిసి కీలక పాత్ర పోషించగలవని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. మూడో దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్‌లో పర్యటిస్తున్న ప్రధాని, అమ్మాన్‌లో జరిగిన భారత్-జోర్డాన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉందని మోదీ గుర్తు చేశారు. జోర్డాన్‌తో దీర్ఘకాలిక సంబంధాలను నిర్మించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఒకప్పుడు గుజరాత్ నుంచి పెట్రా మీదుగా ఐరోపాకు వాణిజ్యం సాగేదని గుర్తు చేస్తూ, ఇరుదేశాల భవిష్యత్ శ్రేయస్సు కోసం పాత వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు. భారత్ వృద్ధి రేటు 8 శాతానికి పైగా కొనసాగుతోందని, ఉత్పాదకత, సుపరిపాలన, ఆవిష్కరణల ఆధారిత విధానాల ఫలితంగా ఇది సాధ్యమైందని ప్రధాని తెలిపారు. జోర్డాన్ నుంచి వచ్చే వ్యాపారులు, పెట్టుబడిదారులకు భారత్‌లో కొత్త అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వేగవంతమైన భారత వృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం ఉందని అన్నారు. పెట్టుబడులపై మంచి రాబడులు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్, జోర్డాన్‌లు కలిసి పనిచేస్తే స్థిరమైన సరఫరా గొలుసు నిర్మాణంలో కీలక పాత్ర పోషించవచ్చని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.



**వచ్చే ఐదేండ్లలో రూ.500 కోట్ల ఒప్పందం**

వచ్చే ఐదేండ్లలో రూ.500 కోట్ల మేర భారత్-జోర్డాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదించారు. ఇరుదేశాల మధ్య స్నేహపూరిత వాతావరణం కొనసాగాలని ఆయన అభిప్రాయపడ్డారు. జోర్డాన్ క్రౌన్ ప్రిన్స్ అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా -2 మంగళవారం ప్రధాని మోడీని స్వయంగా జోర్డాన్ మ్యూజియంకు తీసుకెళ్లారు. మ్యూజియంలో జోర్డాన్ చరిత్ర, సంస్కృతి యొక్క విభిన్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా "అల్-హుస్సేన్‌కు "కృతజ్ఞుడిని". ఆయనతో 'విస్తృతంగా సంభాషించాను. జోర్డాన్ పురోగతి పట్ల ఆయనకున్న మక్కువ స్పష్టంగా కనిపిస్తుంది' అని ప్రధాని మోడీ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. "యువత అభివృద్ధి, క్రీడలు, అంతరిక్షం, ఆవిష్కరణ, వికలాంగుల సంక్షేమం వంటి రంగాలకు క్రౌన్ ప్రిన్స్ చేసిన కృషి నిజంగా గొప్పది" అని మోడీ అన్నారు. జోర్డాన్ వృద్ధి పథాన్ని బలోపేతం చేయడానికి అల్-హుస్సేన్ తన ప్రయత్నాల్లో

## టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తం 9 రోజుల పాటు ప్రతి రోజు రెండు సెషన్స్‌లో ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి వివరాల కోసం స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు


**హెూలీ పండుగ నేపథ్యంలో మార్చి 3 పరీక్షలు మార్చి 4కు వాయిదా**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. మార్చి 3న జరగాల్సిన ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్-2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించింది. మార్చి 3న హెూలీ పండుగ ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. మిగిలిన అన్ని పరీక్షలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ప్రాక్టికల్ పరీక్షల్లో ఎలాంటి మార్పులు లేవని, అవి ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సవరించిన తేదీలను గమనించాలని సూచించింది. సవరించిన పరీక్షల షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

### ఐడీపీఎల్ భూముల కబ్జాపై

## విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నగరంలోని కూకట్‌పల్లిలో సర్వే నంబర్ 376లో ఉన్న సుమారు రూ.4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూముల కబ్జా ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ భూముల విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పర ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఐడీపీఎల్ భూములను కబ్జా చేశారని, అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం, కూకట్‌పల్లిలోని ఐడీపీఎల్ కు చెందిన విలువైన భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించింది.

**ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన ఎమ్మెల్యే**

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. ఐడీపీఎల్ భూములపై విచారణ జరిపించాలని తానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను, ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. భూములకు సంబంధించిన అన్ని ఆధారాలను ప్రభుత్వానికి సమర్పించానని, తన అభ్యర్థన మేరకే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ విచారణలో నిజాలు వెలుగులోకి వస్తాయని, ఐడీపీఎల్ భూములపై అక్రమాలు, కబ్జాలు చేసింది ఎవరో స్పష్టమవుతుందని మాధవరం కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఈ విచారణతో వివాదానికి తుది పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.




## సోనియా, రాహుల్ గాంధీలకు ఊరట

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు కొంత ఊరట లభించింది. ఈ కేసులో సోనియా, రాహుల్‌తో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన తాజా చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని అందజేయాలంటూ మెజిస్ట్రేటు కోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రత్యేక కోర్టు పక్కన పెట్టింది. ఎఫ్ఐఆర్ కాపీని నిందితులకు అందించాల్సిన అవసరం లేదని వాదిస్తూ ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే విచారణ చేపట్టారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని మాత్రమే నిందితులకు తెలియజేయవచ్చని కోర్టు తీర్పు వెల్లడించింది.మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఈడీ ఫిర్యాదు మేరకు, అక్టోబర్ 3న ఢిల్లీ పోలీసులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఇతర నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గాంధీ కుటుంబం వ్యక్తిగత లాభాల కోసమే తమ పదవులను దుర్వినియోగం చేసుకుందని ఆరోపిస్తూ ఈడీ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో సోనియా, రాహుల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్ (వైఐ), డోటెక్స్ మర్చండైజ్ లిమిటెడ్, డోటెక్స్ ప్రమోటర్ సునీల్ భండారి, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) తదితరులపై నేరపూరిత కుట్ర, నమ్మకద్రోహం, మోసం, ఆస్తి దుర్వినియోగం వంటి అభియోగాలను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్‌లో ఈడీ ఢిల్లీ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరించింది. ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా దాఖలైన చార్జిషీట్‌కు ప్రిడికేట్ నేరంగా పరిగణించదగిన ఎఫ్ఐఆర్ ఆధారం లేదని కోర్టు స్పష్టం చేసింది.

## నేడే తుది విడత ఎన్నికల పోలింగ్

- 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు స్థానాలకు పోలింగ్
- బరిలో 12,652 మంది సర్పంచ్ అభ్యర్థులు
- వార్డు స్థానాలకు 75,725 మంది పోటీ
- రాష్ట్ర ఎన్నికల సంఘం



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా తుది విడతలో 182 మండలాల్లోని 3,752 పంచాయతీల్లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్టు ఎన్నికల సంఘం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. సర్పంచ్ స్థానాలకు 12,652 మంది, వార్డు స్థానాలకు 75,725 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, ఆ తర్వాత మధ్యాహ్నం 2గంటల నుంచి కౌటింగ్ ఉంటుందన్నారు. 31 జిల్లాల్లో 36,483 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 53,06,401 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 26,01,861 మంది పురుష ఓటర్లు, 27,04,394 మంది మహిళా ఓటర్లు, 140 మంది ఇతరులు ఉన్నారని వివరించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు 4,502 మంది రిటర్నింగ్ అధికారులను, 77,618 మంది ఇతర సిబ్బందిని నియమించినట్టు వివరించారు. మూడు విడతలకు కలిపి మొత్తం 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. బుధవారం సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తామనీ, వీలు కాకుంటే గురువారం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్ల నియామకం జరిగిందని తెలిపారు. ఓటు వేసే వారు తమ ఎలక్షన్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర 18 రకాల ఐడీ కార్డులను అనుమతించినట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా చివరి విడతలో 3,547 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు వెబ్ కాస్టింగ్ లాగిన్ పాస్వర్డ్ ఎన్నికల సంఘం ఇచ్చింది. పోలింగ్, ఇబ్బందులు, ఇతర శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారు. నెట్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లో లోకల్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేశారు. పంచాయతీ ఎన్నికల కోడ్ అమలైనప్పటినుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.9,11,34,563 నగదు స్వాధీనం చేసుకున్నామని

మిగితా 4వ పేజీలో

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం

- డీలిమిటేషన్‌పై కార్పొరేటర్ల ఆందోళన
- వార్డుల పేర్లు మార్చాలని, హద్దులపై అభ్యంతరాలు

వివరాలు 4వ పేజీలో

## కొండగట్టు ఆలయానికి నోటీసు ఇవ్వడం అన్యాయం

**హిందూ భక్తుల విశ్వాసాలపై దాడి**

**రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్**



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి అటవీ శాఖ షోకాజ్ నోటీసు జారీ చేయడంపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన, సనాతన ధర్మానికి ప్రతీక అయిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంపై ఈ తరహా చర్యలు హిందూ భక్తుల విశ్వాసాలపై దాడిగా భావిస్తున్నామని ఆయన మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి మరియు ఆలయ ఆవరణకు కేవలం ఆరు ఎకరాల భూమి పరిమితి అంటూ కొత్త వాదనను తెరపైకి తేవడం భక్తులకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందని రాంచందర్ రావు తెలిపారు. అటవీ శాఖ పేర్కొంటున్న ఆరు ఎకరాల పరిధిలోనే భక్తులకు అత్యంత అవసరమైన అన్నదాన సత్రం, పబ్లిక్ టాయిలెట్లు, వాటర్ ప్లాంట్, ఆగమ పాఠశాల, వేద విద్యార్థుల వసతి గృహం, భోజనశాల వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ఈ అంశంపై దేవాదాయ శాఖ కూడా అటవీ శాఖకు నోటీసు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భూముల విషయంలో ఆలయం%-%అటవీ శాఖల మధ్య కొనసాగుతున్న వివాదం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.

కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భక్తుల విశ్వాసాలు, ధార్మిక సంప్రదాయాలు, పేద భక్తుల ఇబ్బందులు, ప్రజల సౌకర్యాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. గిరి ప్రదక్షిణ, వాహన పూజలు, పార్కింగ్ వంటి అంశాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే ఉద్దేశంతో దేవాదాయ శాఖ అభ్యంతరం తెలుపుతున్నప్పటికీ అటవీ శాఖ నోటీసు జారీ చేయడం అనవసర ఉద్రిక్తతలకు దారి తీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కొండగట్టు వద్ద ఆరు ఎకరాల స్థలానికి ప్రత్యామ్నాయంగా రాంసాగర్ గ్రామంలో దేవాదాయ శాఖకు చెందిన భూముల నుంచి ఎనిమిది ఎకరాలు కేటాయించేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చినప్పటికీ, అటవీ శాఖ కొండగట్టు ఆలయ పరిధిలోనే వివాదాన్ని కొనసాగించడం వెనుక ఉన్న ఉద్దేశాలపై అనేక అనుమానాలు నెలకొంటున్నాయని రాంచందర్ రావు తెలిపారు. ఇదిలా ఉండగా, కొండగట్టు అంజన్న ఆలయానికి సంబంధించిన భూములపై గతంలో సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన సీనియర్ సర్వేయర్ లక్ష్మణ్ రావు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారని స్థానికులు వెల్లడిస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి..





- **మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
- **వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**


గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందరరేగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్‌కు పితృవియోగం..

- **ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**బలగం టీవీ, హైదరాబాద్**

టీవీ 9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజినీకాంత్ తండ్రి వెల్లలచెరువు సాంబశివ రావు మరణించారు విషయం తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్-డీవోటీ పెన్షనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షుడిగా సాంబశివరావు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎంతో క ృషి చేశారని గుర్తుచేసుకున్నారు. సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని, తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

వెల్లలచెరువు సాంబశివరావు మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తండ్రిని కోల్పోయి తీరని దుఃఖంలో ఉన్న రజినీకాంత్ కి మరియు వారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.



## ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇన్‌చార్జి కలెక్టర్ అభినందన..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో జిల్లా కు చెందిన సోషల్ వెలేఠర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల హస్త కళలు ప్రదర్శించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు. హైదరాబాద్ లో ఇటీవల తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించగా, జిల్లాకు చెందిన సోషల్ వెలేఠర్ డిగ్రీ కళాశాలకు చెందిన బీ ఎస్ సీ (హానర్స్) డిజైన్ టెక్నాలజీ విద్యార్థులు ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వారు తమ నైపుణ్యంతో తీర్చిదిద్దిన ఫాబ్రిక్ పెయింటింగ్స్, గార్మెంట్స్, పెయింటింగ్స్, ఆర్ట్ గ్యాలరీ ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందరరేగా ఆ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ఐ డీ ఓ సీ లో కలిశారు. వారి ఉత్పత్తులు పరిశీలించి, ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ లావణ్య, పౌజియా బేగం, పల్లవి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం వాయిదా

**బలగం టీవీ, హైదరాబాద్**



బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీన నిర్వహించాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు బిఆర్ఎస్ ఎల్పీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేయడం జరిగింది. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.

## తెలంగాణ జాగృతి పోరాటంతోనే ఐడీపీఎల్ భూముల విచారణకు ఆదేశం..

- **తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**బలగం టీవీ, మేడ్చల్**



ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడం ముమ్మాటికీ తెలంగాణ జాగ ృతి విజయమేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.జాగ ృతి 'జనంబాట' కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయాన్ని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని కవిత తెలిపారు. ఈ విషయాలనే తాను మీడియా ముఖంగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లానని, ప్రభుత్వం స్పందించి విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కలిపి విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని ఆమె అన్నారు. ఈ విచారణలో నిజాలను నిగ్గు తేల్చాలి. రాజకీయ కారణాలతో తమ కుటుంబంపై ప్రత్యర్థులు చేసిన తప్పుడు ఆరోపణలు కూడా ఈ విచారణలో తేలిపోతాయి అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ విచారణల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని విమర్శించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ భూములను అక్రమార్కుల చెర నుంచి విడిపించాలని, ఆ భూములన్నీ ప్రజలకే చెందాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ జాగ ృతి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, ఈ పోరాట ఫలితమే విచారణకు ఆదేశాలు అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## అమెరికా నుంచి వచ్చి ఓటు వేసిన మామ

- **ఒక్క ఓటు తేడాతో గెలిచిన కోడలు..!**
- **ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంత విలువైనదో నిరూపించిన బాగాపూర్ పంచాయతీ ఎన్నికలు**

**బలగం టీవీ, నిర్మల్**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉత్కంఠభరితమైన ఫలితం నమోదైంది. కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేసిన ముత్యాల శ్రీవేద కేవలం ఒక్క ఓటు తేడాతో సంచలన విజయం సాధించి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ విజయం వెనుక ఆమె మామ చేసిన త్యాగం మరియు ఆ ఒక్క ఓటు విలువ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ముత్యాల శ్రీవేద ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలుసుకున్న ఆమె మామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డి, అమెరికాలో తన పనిని పక్కనపెట్టి, ఎన్నికల పోలింగ్‌కు నాలుగు రోజుల ముందే ప్రత్యేకంగా స్వగ్రామానికి చేరుకున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవంతో, తన కోడలి గెలుపుపై ఆశతో ఆయన వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో శ్రీవేద సాధించిన విజయం, ఇంద్రకరణ్ రెడ్డి వేసిన ఆ ఒక్క ఓటు వల్లే సాధ్యమైందని గ్రామంలోని ప్రజలు పేర్కొంటున్నారు.

| అంశం | సంఖ్య |
| --- | --- |
| మొత్తం ఓట్లు | 426 |
| పోలైన ఓట్లు | 378 |
| ముత్యాల శ్రీవేద | 189 ఓట్లు |
| హర్షస్వాతి | 188 ఓట్లు |
| చెల్లని ఓట్లు | 1 |
| విజయం తేడా | ఒక్క ఓటు (1) |

కేవలం ఒక్క ఓటు తేడాతో వచ్చిన ఈ విజయం ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను, దాని శక్తిని మరోసారి చాటిచెప్పింది. ఈ అనూహ్య విజయంపై బాగాపూర్ గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అమెరికా నుంచి వచ్చి ఓటు వేసిన మామ మరియు ఒక్క ఓటు తేడాతో గెలిచిన కోడలి కథ%ా% ఓటు హక్కు ప్రాధాన్యతపై అందరికీ గుర్తుండిపోయే గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

- **మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీదేవి.**
- **వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.**
- **హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

అమ ృత్ 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (ఎంఏ అండ్ యూడీ) సెక్రటరీ శ్రీదేవి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ లోకల్ బాడిల్లో అమ ృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. అమ ృత్ 2.0 కింద నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ వేసే పనులను మొదలు పెట్టగా, అన్ని జిల్లాల వారీగా పనుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ.. అమ ృత్ 2.0 కింద చేపట్టిన పనులను నిరీ?త గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సామగ్రి అందుబాటులో ఉండాలని, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అమ ృత్ 2.0 కింద సిరిసిల్ల నియోజకవర్గంలో రూ. 100 కోట్ల నిధులతో నీటి ట్యాంకులు, పైప్ లైన్ పనులు మొదలు పెట్టారని, ఆయా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.13 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపై అభినందించారు. ఈ వీడియో కానారేన్స్ లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్.

**బలగం టీవీ, జగిత్యాల**

జగిత్యాల జిల్లా ఆదర్శనగర్ కు చెందిన వెల్లుల్ల మమత అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం






# కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు దివాళా రాజకీయాలకు నిదర్శనం..

- **బీఆర్ఎస్ నేత కంచర్ల రవి గౌడ్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ రహితమని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 'ఖతం' అయిందని కాంగ్రెస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. మొదటి రెండు విడతల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక చోట్ల గౌరవప్రదమైన ఫలితాలు సాధించిందని తెలిపారు. కేటీఆర్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం పరువు కోసం కాదని, పార్టీ శ్రేణులకు ధైర్యం, దిశానిర్దేశం ఇవ్వడానికేనని తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఆత్మీయత అంటే ఏంటో తెలియదని, అధికారం అంటే దౌర్జన్యమని భావించే కాంగ్రెస్ నాయకులకు ఆత్మీయ సమావేశాల ఉద్దేశం అర్థం కాదని ఏద్దేవా చేశారు. 2009 ఎన్నికల్లో గెలుపు తేడాలపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదని, ప్రజల తీర్పు ఎప్పుడూ బీఆర్ఎస్ నాయకత్వానికి అనుకూలంగానే ఉందని అన్నారు. కేటీఆర్ ప్రజల మధ్యే ఉంటూ, సిరిసిల్లను దేశానికే ఆదర్శంగా అభివృద్ధి చేసిన నాయకుడని పేర్కొన్నారు. 'యువరాజు' అంటూ వ్యక్తిగత దూషణలకు దిగడం కాంగ్రెస్ రాజకీయ దివాళాకు నిదర్శనమని, హత్యా రాజకీయాలపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. చరిత్రలో దాడులు, దౌర్జన్యాలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుంచుకోవాలని అన్నారు. 8 లక్షల కోట్ల అప్పులపై మాట్లాడే ముందు, కాంగ్రెస్ తమ హామీలు ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్? చేశారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతు సంక్షేమం అన్నీ బీఆర్ఎస్ హయాంలోనే విస్తృతంగా అమలయ్యాయాని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజలకు నిరాశ మిగిల్చిందని తెలియజేశారు. గ్రామాల్లో సర్పంచులను వేధిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే తప్ప, భయంతో ఏర్పాటు చేసినది కాదని అన్నారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీని 'ఖతం' అయిందని చెప్పే ముందు, కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్థ పాలనకు సమాధానం చెప్పాలని డిమాండ్? చేశారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ అహంకారానికి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, అరికెలా వినయ్, ఎస్ కె అఫ్రోచ్, కళ్యాడప్ యశ్వంత్, కట్ట సిద్దార్థ, కుర్ర విషు?, సామల శ్రీకర్, గుజ్జిల్లో అభినయ్, బాసాని అనీష్ కుమార్, కాసార్ల మణిశర్మ, బినవేణి యశ్వంత్, కోయేటి జాశ్వంత్, కంకణాల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచులను సన్మానించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వంత గ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో సోమవారం రోజున నూతన సర్పంచులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువ కప్పి, పుష్పగుఛరే అందజేసి ఘనంగా సన్మానించారు.

# పంచాయతీ మూడో ఫేజ్ ఎన్నికలకు సిద్ధం

- **ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లోని 80 జీపీలు, 551 వార్డుల్లో ఎన్నికలు.**
- **మొత్తం ఓటర్లు మంది 1,27,920.**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ నెల 17 వ తేదీన బుధవారం ఆయా గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.

మొత్తం ఓటర్లు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించను న్నారు. గంభీరావుపేట మండలంలో 17,811మంది పురుషులు, 18,996 మహిళలు మొత్తం 36,807, ముస్తాబాద్ మండలంలో 18,658 మంది పురుషులు, మహిళలు 19,842 మొత్తం 38,500 ఓటర్లు ఉన్నారు. వీర్నపల్లి మండలంలో 5,769 మంది పురుషులు, 5,958 మంది మహిళలు మొత్తం 11,727 మంది, ఎల్లారెడ్డిపేట మండలంలో 19,690మంది పురుషులు, 21,196 మహిళలు మొత్తం 40,886 మంది ఓటర్లు ఉన్నారు.



**551 పోలింగ్ కేంద్రాలు..**

ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 87, వార్డు స్థానాలు 762ఉండగా, సర్పంచ్ స్థానాలు 7, వార్డు స్థానాలు 211 ఏకగ్రీవమయ్యాయి. ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు 379, వార్డు స్థానాలకు 1,526 అభ్యర్థులు మంది పోటీలో ఉన్నారు.

**ప్రణాళిక సిద్ధం**

ఎన్నికలకు మూడు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల సామగ్రి, అధికారులు, సిబ్బందిని తరలించేదుకు ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం జోన్స్ 7, రూట్స్ 10, గంభీరావుపేట మండలంలో జోన్స్ 5, రూట్స్ 10, ముస్తాబాద్ మండలంలో జోన్స్ 4, రూట్స్ 8, వీర్నపల్లి మండలంలో జోన్స్ 2, రూట్స్ 5 ప్రణాళిక సిద్ధం చేశారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 551 సిద్ధం చేశారు.

**ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన 18 ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

ఆధార్, భారతీయ పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా జారీ చేసిన స్మార్ట్ కార్డు, శాసనసభ, శాసనమండలి జారీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, లోక్ సభ, రాజ్యసభ జారీ చేసిన ఎంపీ గుర్తింపు కార్డు, ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు జారీ చేసిన ఫొటోలతో కూడిన ఉపాధి హామీ జాబ్ కార్డు, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, రేషన్ కార్డు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువపత్రాలు, పెన్షన్ పత్రాలు, ఆయుధాల లైసెన్స్, దివ్యాంగ ధ ృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్.

# ఎన్నికలకు 730 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు..

- **పోలింగ్, కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.**
- **ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా,ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష' బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందరరేగా ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్:33, జోనల్ టీమ్స్:06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్:04, స్ట్రయికింగ్ ఫోర్స్:02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన



వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

**ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం..**
**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# భూ భారతిపై ఇన్‌చార్జి కలెక్టర్ సమీక్ష..

- **ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమావేశం.**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**


భూ భారతి అమలుపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్షించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం నిర్వహించారు. భూ భారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల స్థితిగతులపై ఆరా తీశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భూ భారతి లో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల వివరాలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రణాళిక ప్రకారం కసరత్తు చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమీక్షలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పర్యవేక్షకులు వేణు, సురేష్, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మినీ వేలంలో యువక్రికెటర్ల హవా

- కామెరూన్ గ్రీన్‌ను రూ.25.20 కోట్లకు దోచుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్
- మథీశ పథిరనకు రూ.18 కోట్లు
- లివింగ్‌స్టోన్‌కు రూ. 13 కోట్లు పెట్టిన ఎస్ఆర్‌హెచ్
- ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ అన్‌క్యాప్డ్ టాప్ స్టార్స్





**బలగం టీవీ, హైదరాబాద్**

పంతొమ్మిదో సీజన్ కోసం అబుధాబీ వేదికగా నిర్వహించిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మినీ వేలం ఆసక్తికర మలుపులతో సాగింది. యువ క్రికెటర్లు అంచనాలను తలకిందులు చేస్తూ భారీ ధరలు పలకడంతో వేలం ఆద్యంతం ఉత్కంఠ రేపింది.

వేలం ఆరంభంలోనే కామెరూన్ గ్రీన్ను రూ.25.20 కోట్లకు, మథీశ పథిరనను రూ.18 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత భారత యువ ఆటగాళ్ల ప్రభంజనం కొనసాగింది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మలు అత్యధిక ధర పలికిన అన్‌క్యాప్డ్ ఆటగాళ్లుగా నిలిచారు.



చివరిలో లియాం లివింగ్‌స్టోన్ను రూ.13 కోట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేయడంతో అతడు టాప్%-%5లో స్థానం సంపాదించాడు.

ఇక పాతికేళ్లు కూడా నిండని కుర్రాళ్లు హాట్‌కేకుల్లా అమ్ముడవ్వడం విశేషంగా మారింది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మలు ఏకంగా రూ.14.20 కోట్లు దక్కించుకున్నారు. మధ్యప్రదేశ్ పేసర్ మంగేశ్ యాదవ్‌ను రూ.5.20 కోట్లకు కొనుగోలు చేశారు.

**టాప్-5 ధరలు:**

కామెరూన్ గ్రీన్ - రూ.25.20 కోట్లు (కోల్‌కతా నైట్ రైడర్స్)

మథీశ పథిరన - రూ.18 కోట్లు (కోల్‌కతా నైట్ రైడర్స్)

కార్తిక్ శర్మ -రూ.14.20 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)

ప్రశాంత్ వీర్ - రూ.14.20 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)

లియాం లివింగ్‌స్టోన్ - రూ.13 కోట్లు (సన్‌రైజర్స్ హైదరాబాద్)

**ఫ్రాంచైజీల కొనుగోళ్లు (ముఖ్యమైనవి):**

కోల్‌కతా నైట్ రైడర్స్: కామెరూన్ గ్రీన్, మథీశ పథిరన, ముస్తాఫిజుర్ రెహ్మాన్, ఫిన్ అలెన్.

సన్‌రైజర్స్ హైదరాబాద్: లియాం లివింగ్‌స్టోన్, జాక్ ఎడ్వర్డ్స్, శివం మావి.

చెన్నై సూపర్ కింగ్స్: ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ, రాహుల్ చాహర్, అకీల్ హొసేన్, మ్యాట్ హెన్రీ తదితరులు.

ఢిల్లీ క్యాపిటల్స్: అకీబ్ దార్, కైలీ జేమీసన్, బెన్ డకెట్, పృథ్వీ షా.

గుజరాత్ టైటాన్స్: జేసన్ హోల్డర్, టామ్ బ్యాంటన్.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: వెంకటేశ్ అయ్యర్, మంగేశ్ యాదవ్.

**కొనుగోలు కాకపోయిన ప్రముఖులు:**

ఈ వేలంలో ఆశలు పెట్టుకున్న పలువురు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లకు నిరాశ ఎదురైంది. జానీ బెయిర్‌స్టో, డెవాన్ కాన్వే, రహ్మనుల్లా గుర్బాజ్తో పాటు తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ను కూడా ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. మొత్తంగా చూస్తే, ఈ ఐపీఎల్ మినీ వేలం యువ భారత క్రికెటర్లకు వేదికగా మారి, భవిష్యత్ సీజన్లపై భారీ అంచనాలను పెంచింది.

# ఆసియా కప్‌లో భారత్ రికార్డు విజయం



- మలేసియాపై 315 పరుగుల తేడాతో ఘన జయం
- అభిజ్ఞాన్ కుందు డబుల్ సెంచరీ, దీపేశ్ ఐదు వికెట్లు

**బలగం టీవీ, హైదరాబాద్**

అండర్-19 ఆసియా కప్లో భారత యువ జట్టు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది. యుఎఇ వేదికగా మంగళవారం మలేసియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 315 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన భారత అండర్ -19 జట్టు 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ సంచలనం అభిజ్ఞాన్ కుందు అజేయ డబుల్ సెంచరీతో (209లి) వీరవిహారం చేశాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన మలేసియా అండర్%-%19 జట్టును భారత బౌలర్లు కేవలం 93 పరుగులకే ఆలౌట్ చేశారు. మలేసియా తరపున హంజా (35), డియాజ్ పాత్రో (13), ముహద్ అఫినిద్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు సాధించారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 22 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని కట్టడి చేశాడు. మోహన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన శుభారంభం లభించలేదు. కెప్టెన్ అయుష్ మాత్రే (14), వన్‌డౌన్‌లో వచ్చిన విహాన్ మల్హోత్ర (7) త్వరగా పెవిలియన్ చేరారు. అయితే ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ దూకుడైన ఇన్నింగ్స్‌తో స్కోరును పరుగులు పెట్టించాడు. 26 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి జట్టుకు ఊపు ఇచ్చాడు.

ఆ తర్వాత వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు ఇన్నింగ్స్‌ను చక్కగా ముందుకు నడిపించారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసిన వేదాంత్ 7 ఫోర్లతో 90 పరుగులు చేసి సెంచరీకి తృటిలో మిస్ అయ్యాడు. మరోవైపు అభిజ్ఞాన్ కుందు ఆకాశమే హద్దుగా చెలరేగి, 125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్సర్లతో 209 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో భారత్ ప్రత్యర్థి ముందు 409 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని ఉంచి, చివరికి రికార్డు విజయాన్ని అందుకుంది.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం

- డీలిమిటేషన్‌పై కార్పొరేటర్ల ఆందోళన
- వార్డుల పేర్లు మార్చాలని, హద్దులపై అభ్యంతరాలు

**బలగం టీవీ, హైదరాబాద్**



నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో డివిజన్ల డీలిమిటేషన్‌కు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను అధికారులు సభ ముందుకు తీసుకువచ్చారు. డివిజన్ల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్తో పాటు పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. డివిజన్ల విభజన ఏ ప్రాతిపదికన జరిగిందో స్పష్టత లేదని అసహనం వ్యక్తం చేస్తూ తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వార్డుల సంఖ్యను 300కు పెంచిన నేపథ్యంలో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. సరిహద్దులు, ఇతర వివరాలను జీవో నెం.266లో పొందుపరిచినట్లు చెప్పారు. వార్డుల పెంపుపై అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఇందుకు గడువు రేపటితో ముగుస్తుందని స్పష్టం చేశారు. జీవో 570లోని రూల్%-%4 ప్రకారం సహజ సరిహద్దులు, నాలాలు, ప్రధాన రహదారులు, ల్యాండ్‌మార్కులు, రైల్వే లైన్ల ఆధారంగా పునర్విభజన చేస్తున్నామని వెల్లడించారు. పాత రికార్డులలోని సర్వే నంబర్ల ప్రకారమే విభజన జరుగుతోందని, ఏ వార్డును కూడా అసెంబ్లీ నియోజకవర్గ పరిధి నుంచి మార్చడం లేదని కమిషనర్ స్పష్టం చేశారు. వార్డుల పునర్విభజనపై సరైన సమాచారం ఇవ్వలేదని దానం నాగేందర్ అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిసర మున్సిపాలిటీల విలీనాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అది శాస్త్రీయంగా జరిగిందా? లేదా? అన్న సందేహం ఉందన్నారు. అభ్యంతరాల స్వీకరణకు గడువు పొడిగించాలని కోరారు. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నివేదిక ఆధారంగా విలీన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులతో చర్చించలేదని విమర్శించారు.

డివిజన్ల పునర్విభజనకు వ్యతిరేకంగా బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తమను సంప్రదించకుండా డివిజన్లను పెంచుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీలు ఎంఐఎం ప్రయోజనాల కోసమే పునర్విభజన చేస్తున్నాయని విమర్శించారు. ఈ పరిణామాలతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం తీవ్ర వాగ్వాదాలు, నిరసనల మధ్య కొనసాగింది.

# తెలంగాణ విద్యా సంస్కరణలకు కేంద్రం చేయూత కావాలి

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించినున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (%య్రాజ%) ఏర్పాటు చేయాదల్చామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు... తెలంగాణలో విద్యా రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. YIIRS మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి.. అందుకు సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# నేడే తుది విడత ఎన్నికల పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం తెలిపింది. రూ.2,28,32,539 విలువైన మత్తు పదార్థాలు, రూ.3,81,63,154 విలువైన మద్యం సీజ్ చేశామని పేర్కొంది. 12,20,500 విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.78,33,840 విలువ చేసే ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 36,165 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సంఘం వివరించింది. గ్రామాల అభివృద్ధి కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లందరూ పోలింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది. అలాగే ఫిర్యాదుల కోసం 92400212456 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు

# హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

వీలుగా హైదరాబాద్ కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అట్టుడికిన పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పుడు, విత్తనాలు విత్తడం , కోతతో సహా అత్యంత రద్దీగా ఉండే వ్యవసాయ కాలాల్లో పనులను నిలిపివేసేందుకు రాష్ట్రాలు ముందస్తు నోటిఫికేషన్లు జారీ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ చట్టాన్ని అమలు చేయడంలో గ్రామసభలు, స్థానిక స్వపరిపాలన సంస్థల పాత్రను తగ్గించడానికి కూడా బిల్లు ప్రయత్నిస్తుంది. ఇది మొబైల్ ఆధారిత వ్యవస్థలు, బయోమెట్రిక్ ప్రామాణీకరణ, జియో-ట్యాగింగ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆడిట్‌లు వంటి సాంకేతిక జోక్యాలపై ఆధారపడటాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ చర్యలు ఇప్పటికే పెద్ద సంఖ్యలో కార్మికులను వారి హక్కుల నుంచి మినహాయించడానికి దారితీశాయి. కనుక తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలంటూ పార్లమెంటు లోపల, వెలుపల బిల్లును వ్యతిరేకిస్తూ.. వామపక్ష పార్టీలు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశాయి.